లెక్చరర్స్‌కాలనీలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

తెలంగాణ భవన్‌లో ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త

ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న జోనల్ కమిషనర్ పంకజ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న జడ్జిలు, న్యాయవాదులు

గడ్డిఅన్నారంలో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్,మాజీ కౌన్సిలర్ రమేశ్ ముదిరాజ్

అమరుల త్యాగఫలమే తెలంగాణ

• ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు • జెండా ఎగురు వేసిన ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జెండాను ఎగుర వేసిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, జూన్2: తెలంగాణ కోసం ఎంతో మంది ప్రాణాలను బలిదానం చేయడం, కేసీఆర్ పోరాట పటిమతో రాష్ట్రం ఏర్పడిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం బాలాపూర్ చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి చందన చెరువు కట్టపై ఉన్న అమర వీరుల స్థూపం దగ్గర అమర వీరులకు నివాళులర్పించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం దగ్గర జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం కోసం ప్రాణాలను బలిదానం చేసిన కుటుంబాలను, ఉద్యమ నాయకులను సన్మానించుకుంటున్నట్లు తెలిపారు. బడంగ్‌పేటలో ఉన్న ప్లే గ్రౌండ్‌కు సిరిపురం యాదయ్య పేరు పెట్టుకున్నట్లు తెలిపారు. జయశంకర్ సార్ విగ్రహం బాలాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేశామన్నారు. కార్య క్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, మాజీ ఎంపీపీ సిద్ధాల లావణ్య బీరప్ప, కార్పొరేటర్లు భూపాల్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు అర్కల కామేశ్ రెడ్డి, దిండు భూపేశ్ గౌడ్, శ్రీను నాయక్, విజయ లక్ష్మి, సునీత బాల్‌రాజ్, లలిత పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో...

ఎల్‌బీనగర్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని జోనల్ కమిషనర్ పంకజ ఎగురవేశారు. మోహన్‌నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు మల్లేశ్ గౌడ్, జగన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దశాబ్ది వేడుకల్లో జాతీయ పతాకాన్ని సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఆవిష్కరించారు. నాయకులు నర్సింహ, మాణిక్ ప్రభు, నర్సింగ్‌రావు, నాగభూషణం గౌడ్, రాజు, సహదేవ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్ డివిజన్‌లో..

మన్సూరాబాద్: తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మన్సూరాబాద్ డివిజన్ పరిధి లెక్చరర్స్‌కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ సారథి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టాడని తెలిపారు.

సైదాబాద్ రెడ్డిబస్తీలో జెండా ఎగురవేస్తున్న నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాశ్ చందర్జీ

బీజేపీ కార్యాలయంలో..

ఎల్బీనగర్, చంద్రపురికాలనీలోని రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

చందన చెరువు కట్టపై అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

లెక్చరర్స్‌కాలనీలో..

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మన్సూరాబాద్ డివిజన్ లెక్చరర్స్‌కాలనీలోని కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మహేశ్వరం మండలంలో..

బడంగ్‌పేట: మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాల్లో, తుక్కుగూడ మున్సిపాలిటీ, జల్‌పల్లి మున్సిపాలిటీ, మీర్‌పేట, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పార్టీలకతీతంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు.

కందుకూరులో...

కందుకూరు: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మంద జ్యోతి పాండు, ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో సూరజ్‌కుమార్, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దార్ గోపాల్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, పోలీస్ స్టేషన్‌లో సీఐ మగ్బుల్ జానీ, కందుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీడీవో సరిత,విద్యుత్ ఏఈ రమేశ్‌గౌడ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

సైదాబాద్‌లో..

సైదాబాద్: సైదాబాద్ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మలక్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ నేత మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.

ఎన్టీఆర్‌నగర్ రాజీవ్ గాంధీ చౌరస్తాలో..

ఆర్కేపురం: ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఎన్టీఆర్‌నగర్ రాజీవ్ గాంధీ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు.

మలక్‌పేటలో..

మలక్‌పేట: దశాబ్ది వేడుకలను మూసారాంబాగ్, పాత మలక్‌పేట డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. మూసారాంబాగ్ డివిజన్‌లోని శాలివాహననగర్ మ్యాక్స్ విజన్ చౌరస్తావద్ద టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ బోనగిరి చంద్రశేఖర్, ముప్పిడి ధన్వంత్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన అవతరణ దినోత్సవాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు మహ్మద్ ఖమర్, నోబుల్ విద్యాసంస్థల చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, పున్‌రెడ్డి కృష్ణారెడ్డి, శాలివాహననగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లూరి రఘునందన్‌రెడ్డి, కార్యదర్శి అనిల్‌కుమార్, శాలివాహననగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తరుణ్, జర్నలిస్టులను, మాదిగ రాజకీయ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్, మైలపాక రాంచందర్, బోనగిరి మధుమోహన్, నాగరాజు, నరేందర్, కీసర శివకుమార్ చిన్నపాక రాజు తదితరులను సన్మానించారు. అదేవిధంగా సలీంనగర్‌లోని పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవతరణ వేడుకలను నిర్వహించారు.

హయత్‌నగర్‌లో...

హయత్‌నగర్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం హయత్‌నగర్ డివిజన్‌లోని హయత్‌నగర్ కోర్టు ప్రాంగణం, జీహెచ్ఎంసీ హయత్‌నగర్ వార్డు కార్యాలయం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హయత్‌నగర్ కోర్టు ఆవరణలో జడ్జిలు సల్మా ఫాతిమా, సంకేత్ మిత్రలు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అరుణోదయ కుమార్‌తో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు.

రంగారెడ్డి జిల్లా కోర్టులో..

రంగారెడ్డి జిల్లా కోర్టులు: రంగారెడ్డి జిల్లా కోర్టులో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న రాజేశ్ యాదవ్



మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద జెండాను ఎగుర వేసిన మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి,

డీఆర్‌డీఎల్‌లో జెండాను ఎగురవేసిన ఉద్యోగ సంఘాల నాయకులు

మండల పరిషత్ కార్యాలయంలో ఆవిర్భావ వేడులను నిర్వహిస్తున్న ఎంపీపీ జ్యోతి పాండు, ఎంపీడీవో సరిత

అమరవీరుల స్థూపంవద్ద నివాళులర్పించిన బీఆర్ఎస్ మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి తీగల అజిత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రఘునందన్‌రెడ్డి, భూమేశ్

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద జెండాను ఎగుర వేసిన మేయర్ పారిజాత, కమిషనర్ రఘుకుమార్ , కార్పొరేటరు

హయత్‌నగర్ కోర్టులో అవతరణ వేడుకల్లో పాల్గొన్న జడ్జీలు సల్మా ఫాతిమా, సంకేత్ మిత్ర, పీపీ అరుణోదయ కుమార్

ఎన్టీఆర్‌నగర్ చౌరస్తాలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న చిలుకా ఉపేందర్‌రెడ్డి

నేదునూరులో జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి , వైఎస్ ఎంపీపీ శమంత ప్రభాకర్‌రెడ్డి

లెక్చరర్స్‌కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

రెడ్డిబస్తీలో మహిళలకు మిఠాయిలను పంచుతున్న మాజీ కార్పొరేటర్ స్వర్ణలతారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తపేట మహిళా భవన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరం

టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్, ధన్వంత్‌ల ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన వారిని సన్మానించిన కోట్ల శ్రీనివాస్ పటేల్

కృష్ణతులసీనగర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి

పీఏసీఎస్ కార్యాలయంలో జెండా ఎగుర వేసిన చైర్మన్ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, డైరెక్టర్లు, అధికారులు

అందుబాటులో ఎరువులు, విత్తనాలు

కందుకూరు, జూన్ 2 : రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలను అందించడానికి తమ కార్యాలయంలో అందుబాటులో ఉన్నట్లు పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, డైరెక్టర్లు పొట్టి ఆనంద్, పాండురంగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, సురుసాని సుదర్శన్‌రెడ్డి, దేశం కృష్ణారెడ్డి, సీఈవో నిమ్మ యాదగిరిరెడ్డి, పీఏసీఎస్ కార్యాల యసిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చిన్నారులకు క్విజ్ పోటీలు

సైదాబాద్, జూన్ 2 : సైదాబాద్ శంకేశ్వరబజార్ హనాఫియా మసీదులో వేసవి శిబిరంలో భాగంగా 22 రోజులపాటు ఖురాన్ పరిజ్ఞానం, తల్లిదండ్రులను, పెద్దలు, ఉపాధ్యాయులను ఎలా గౌరవించాలనే అంశంపై పోటీలను నిర్వహించారు. క్విజ్ పోటీలలోప్రతిభ కనబర్చిన బాల బాలికలకు ఆదివారం నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను హనాఫియా మసీదు కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అందజేశారు. హనాఫియా మసీదు అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శి ఫైసల్, ఉపాధ్యక్షుడు హసన్, కోశాధికారి అయాజ్ జహీర్, పాషి, నవాబ్, హబీబ్, అహ్మద్, బిన్ సయద్, నయీం, అర్షద్, అన్వర్ ఇమామ్, వహిద్ ఉద్ జమా, మియాజనీస్ తదితరులు పాల్గొన్నారు.